హిండెన్‌బర్గ్-2 దెబ్బ

నష్టాల్లో అదానీ గ్రూప్ షేర్లు • మెజారిటీ స్టాక్స్ డీలా

ఒక దశలో రూ.1.13 లక్షల కోట్ల సంపద ఆవిరి • సెబీ చీఫ్ రహస్య పెట్టుబడుల కలకలం

మున్ముందు మరిన్ని భారతీయ సంస్థలపై అమెరికా షార్ట్-సెల్లర్ల గురి?

న్యూఢిల్లీ, ఆగస్టు 12: దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ షేర్లు మరోమారు మూకుమ్మడిగా కుప్పకూలాయి. శనివారం మార్కెట్ రెగ్యులేటర్ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్ దంపతులపై అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఈక్విటీ మార్కెట్లు షేక్ అయ్యాయి. ఈ క్రమంలోనే ఆరంభంలో భారీ నష్టాల దిశగా సూచీలు పయనించాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన 10 సంస్థల షేర్లు పెద్ద ఎత్తున క్షీణించాయి. ఫలితంగా అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఒక్కసారిగా దాదాపు రూ.1.13 లక్షల కోట్లు (13.4 బిలియన్ డాలర్లు) హరించుకుపోయింది. అయితే సమయం గడుస్తున్నకొద్దీ అటు సూచీలు, ఇటు షేర్లు తిరిగి కోలుకున్నాయి. అయినప్పటికీ మెజారిటీ షేర్లు నష్టాలకే పరిమితం కావడం గమనార్హం. అంబుజా సిమెంట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ స్వల్పంగా లాభపడ్డాయి. మిగతా 8 షేర్లు 4.14 శాతం నుంచి 0.65 శాతం మేర దిగజారాయి. దీంతో ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు రూ.22,064 కోట్ల నష్టం వాటిల్లింది. ఇక మొత్తంగా చూసినట్లైతే బీఎస్ఈలోని 11 అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ రూ.17 లక్షల కోట్లపైనే. కాగా, సెబీ చీఫ్ మాధవి పురి, ఆమె భర్త ధవల్ బచ్.. బెర్ముడా, మారిషస్‌లోని ఫండ్లలో పెట్టుబడులు పెట్టారని, అవి అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ కనుసన్నల్లో నడుస్తున్నవంటూ హిండెన్‌బర్గ్ ఓ 'విజిల్‌బ్లోయర్' డాక్యుమెంట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అదానీ గ్రూప్ అక్రమాలపై సెబీ విచారణ తూతూ మంత్రంగా సాగిందని ఆరోపించిన సంగతీ విదితమే. అయితే వీటిని ఆదివారం బచ్ దంపతులు కొట్టిపారేశారు. అదానీ గ్రూప్ సైతం వీరితో తమకెలాంటి వాణిజ్య సంబంధాల్లేవని స్పష్టం చేసింది. గత ఏడాది జనవరిలో అదానీ గ్రూప్ అక్రమాలకు పాల్పడిందంటూ హిండెన్‌బర్గ్ విడుదల చేసిన నివేదిక.. భారతీయ స్టాక్ మార్కెట్లలో అల్లకల్లోలం సృష్టించినది తెలిసిందే. అదానీ కంపెనీల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్లకుపైగా పడిపోయింది.

భారతీయ సంస్థలపైనే గురి?

ఏడాదిన్నర క్రితం అదానీ గ్రూప్ ప్రధాన లక్ష్యంగా తొలి రిపోర్టును విడుదల చేసిన హిండెన్‌బర్గ్.. ఇప్పుడు దానికి కొనసాగింపుగా రెండో నివేదికను తెచ్చింది. ఈ నేపథ్యంలో ఈ తరహా రిపోర్టులు మరిన్ని భారతీయ సంస్థలపై రావచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ వంటి ఇంకొందరు అమెరికా షార్ట్-సెల్లర్లు ఈ దిశగా రిసెర్చ్ చేస్తున్నారన్న అభిప్రాయాలను వారు వెల్లడిస్తుండటం సర్వత్రా ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. మొత్తానికి భారతీయ సంస్థలపైనే షార్ట్-సెల్లర్ల గురి ఉందన్నది స్పష్టంగా తెలుస్తున్నది. దీంతో బడా కార్పొరేట్ కంపెనీల్లో ప్రకంపనలు మొదలవుతున్నాయి. మార్కెట్ అక్రమాలు, డొల్ల కంపెనీలు, నిధుల గోల్‌మాల్, కేంద్ర ప్రభుత్వ పెద్దలు-ఉన్నతాధికారుల హస్తం అన్నింటిపైనా షార్ట్-సెల్లర్లు ఆరా తీస్తున్నట్టు సమాచారం.

స్వల్ప నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 56.99 పాయింట్లు పడిపోయి 79,648.92 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 20.50 పాయింట్లు కోల్పోయి 24,347 వద్ద స్థిరపడింది. అయితే ఒకానొక దశలో సెన్సెక్స్ 479.78 పాయింట్లు, నిఫ్టీ 155.40 పాయింట్లు దిగజారాయి. సెన్సెక్స్ షేర్లలో అదానీ పోర్ట్స్, ఎల్‌టీపీసీ, పవర్ గ్రిడ్, ఎస్బీఐ, నెస్లే షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. రంగాలవారీగా యుటిలిటీస్, ఎఫ్ఎంసీజీ నిరాశపర్చాయి. ఆసియా మార్కెట్లలో కొరియా, హాంకాంగ్ లాభాల్లో, చైనా నష్టాల్లో ముగిశాయి.

రిస్క్‌లో ఎంఎఫ్ పెట్టుబడులు!

అదానీ సంస్థల్లోకి రూ.42వేల కోట్లు

హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్ సంస్థల షేర్లలో వివిధ మ్యూచువల్ ఫండ్స్ పెట్టిన పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయిప్పుడు. ముఖ్యంగా రిటైల్ మదుపరుల్లో టెన్షన్ మొదలైంది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన మొత్తం 11 అదానీ గ్రూప్ సంస్థల్లో ఎన్డీటీవీ మినహా మిగతా 10 కంపెనీల్లో మ్యూచువల్ ఫండ్స్ ద్వారా జరిగిన పెట్టుబడులు వాల్యూ రిసెర్చ్ వివరాల ప్రకారం ఈ ఏడాది జూలై ఆఖరు నాటికి రూ.41,814 కోట్లుగా ఉన్నాయి. అయితే టాప్-5 సంస్థల్లోని పెట్టుబడులే రూ.41వేల కోట్లుగా ఉండటం గమనార్హం. ఇందులో అత్యధికంగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో రూ.13,024 కోట్ల మేర ఉన్నాయి. అత్యల్పంగా సంఘీ ఇండస్ట్రీస్ రూ.5.95 కోట్లుగా ఉన్నాయి.

మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు	విలువ (రూ.కోట్లలో)
అదానీ పోర్ట్స్	13,024.22
అంబుజా సిమెంట్స్	8,999.25
ఏసీసీ	7,668.38
అదానీ ఎంటర్‌ప్రైజెస్	7,290.63
అదానీ పవర్	4,027.77

బీఎస్ఈలో అదానీ షేర్ల నష్టాలు (%)

సంస్థ	ఆరంభంలో	ముగింపులో
అదానీ ఎనర్జీ సొల్యూషన్స్	17	3.70
అదానీ టోటల్ గ్యాస్	13.39	4.03
ఎన్డీటీవీ	11	3.08
అదానీ పవర్	10.94	0.65
అదానీ గ్రీన్ ఎనర్జీ	6.96	1.12+
అదానీ విల్మర్	6.49	4.14
అదానీ ఎంటర్‌ప్రైజెస్	5.50	1.09
అదానీ పోర్ట్స్	4.95	2.02
అంబుజా సిమెంట్స్	2.53	0.55+
ఏసీసీ	2.42	1.55

'వాణిజ్య దౌత్యవేత్తలు కీలకం'

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): ప్రపంచ మార్కెట్‌లో వాణిజ్య దౌత్యవేత్తల పాత్ర కీలకంగా మారిందని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ శశాంక్ గోయల్ అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో 'విదేశీ వాణిజ్యం-పెట్టుబడులు' అంశంపై ఓ అవగాహన కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ నెల 30దాకా జరిగే ఈ కార్యక్రమానికి ఈజిప్ట్ నుంచి 14 మంది అగ్రశ్రేణి దౌత్యవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోయల్ మాట్లాడుతూ.. గ్లోబల్ మార్కెట్‌లో తాజా పోకడలు నిపుణుల అవసరాన్ని పెంచుతున్నాయన్నారు. దేశాల మధ్య దౌత్య, రాజకీయ సంబంధాలను పెంపొందించడంలో భౌగోళిక, వ్యూహాత్మక పరిస్థితులూ ప్రధానమేనన్నారు. కార్యక్రమంలో సీఐఎస్ హెడ్ డాక్టర్ మాధవి రావులపాటి తదితరులు పాల్గొన్నారు.

బీటీలో భారతీ గ్లోబల్‌కు 24.5% వాటా

డీల్ విలువ రూ.33,500 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 12: బ్రిటన్‌కు చెందిన బహుళజాతి టెలికం సంస్థ బీటీ గ్రూప్‌లో సునీల్ భారతీ మిట్టల్‌కు చెందిన భారతీ గ్లోబల్‌కు 24.5 శాతం వాటా దక్కుతున్నది. డీల్ విలువ దాదాపు రూ.33,500 కోట్లు (4 బిలియన్ డాలర్లు). కాగా, బీటీ గ్రూప్‌లోని ఆల్టీస్ నుంచి 9.99 శాతం వాటాను వెంటనే కొనేస్తున్న భారతీ.. మిగతా వాటాను రెగ్యులేటరీ అనుమతులు వచ్చాక సొంతం చేసుకోనున్నది. అధిక రుణ భారం నేపథ్యంలోనే ఈ వాటాను ఆల్టీస్ అమ్ముకుంటున్నది. ఇదిలావుంటే టాటా, మహీంద్రా, వెల్‌స్పన్ తర్వాత బ్రిటీష్ సంస్థల్లో వాటాలను పొందిన భారతీయ సంస్థగా భారతీ ఎంటర్‌ప్రైజెస్ నిలిచింది.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,5.45,9.15 కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.00,9.15

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.45	సాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00PM	జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.30,6.00,9.30	రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.15,2.30,6.00,9.15
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00PM	శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	ముకుంద ఎ/సి - మేడ్చల్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.15,6.00,9.15	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 2.30,9.30PM	సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సెన్వేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.45,6.00,9.15	రంగ ఎ/సి - జీడిమెట్ల 2.00,9.15PM	VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.15
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట 10.00,2.00,6.00,10.00	మోవీటైమ్ మైత్రీమాల్-సనత్‌నగర్ 11.00,2.30,6.00,9.30	ASIAN ఎంక్కూట్- అత్తాపూర్ 10.00,1.15,4.20,7.20,10.40
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,2.00,6.00,10.00	మోవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.45,1.15PM	ASIAN పీవీఆర్ మూవీస్ - కొంపల్లి 10.30,4.40,7.30,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,7.00,11.00	Cinepolis లులు మాల్- కూకట్‌పల్లి 10.00,1.35,4.00,7.25,10.50	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR పీవీఆర్- ఎర్రమంజిల్ 11.20,6.30,10.30	Cinepolis CCPL- మల్కాజ్‌గిరి 12.15,7.00PM	ASIAN పద్మయనరాథిక- కాప్రా 10.25,1.15,4.20,7.25,10.35
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 10.00,2.00,6.00,10.00	Cinepolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 10.15,1.50,6.35,10.10	లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.40,6.10,9.40
PVR ప్రెస్టేజ్ ఫైమ్ - గచ్చిబౌలి 10.00,11.00,6.00,10.00	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.35,7.35,11.10	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.30,3.15,7.00,10.40
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,2.30,6.30,10.30	Cinepolis సుధ - శాలిబండ 7.10PM	PRASADS ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.00,5.15,7.45,10.30
INOX ఐ.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,1.15,2.30,5.00, 6.30,9.00,10.10	మీరజ్ పీవీఆర్ - బిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,7.20,10.35	జెపి ఎ/సి - చందానగర్ 10.25,1.05,4.20,7.30,10.40
INOX పత్వవెక్షిప్ మాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,5.40,9.40	మీరజ్ పీవీఆర్ - వీడీఎల్ 10.25,12.50,4.05,7.35,10.20	MYTHRI విజయలక్ష్మి-ఎల్‌బీనగర్ 1.40PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.00,3.05,6.00,10.00	మీరజ్ పీవీఆర్ - చందానగర్ అపర్ణ - నల్లగండ్ల 12.45	షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.45
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 11.00,2.30,6.00,9.30	రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి పీవీఆర్ మూవీస్ - కొంపల్లి 10.15,1.20,7.20,10.35	జీపీఆర్- కూకట్‌పల్లి 10.15,1.15,4.15PM
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 10.30,12.35,4.00,7.30,10.55	లక్ష్మీపరమేశ్వర- మియాపూర్ ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 11.00,2.45,6.30,10.15	GLOBAL GLOBAL CINEMAS LLP
	ఐమాక్స్ స్క్రీన్ -ఉప్పల్ ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.20,1.35,4.40,7.30,10.45	
	అపర్ణ - నల్లగండ్ల 12.45 పీవీఆర్ప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.15,1.20,7.20,10.35	
	ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.00,3.55,7.15,10.35	

5 నెలల కనిష్టానికి ఐఐపీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: దేశీయ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) ఈ జూన్‌లో 5 నెలల కనిష్టాన్ని తాకుతూ 4.2 శాతంగానే ఉన్నది. జనవరి తర్వాత ఇప్పుడే ఆ స్థాయి గణాంకాలు నమోదయ్యాయని సోమవారం విడుదలైన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. ఇక గనులు, విద్యుత్తు రంగాలు బాగున్నా.. కీలకమైన తయారీ రంగం నెమ్మదించింది.

జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.54%

రిటైల్ ద్రవ్యోల్బణం గత నెల ఐదేండ్ల కనిష్టానికి తగ్గింది. జూలైలో 3.54 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో ప్రకటించింది. 2019 సెప్టెంబర్‌లో 3.99 శాతంగా నమోదైంది. మళ్లీ ఇప్పుడే ఆ స్థాయి కంటే తక్కువకు చేరింది. ఇక అంతకుముందు నెల జూన్‌లో ఈ వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం రేటు 5.08 శాతంగా ఉండగా, నిరుడు జూలైలో 7.44 శాతంగా ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం కొంతమేర అదుపులోకి రావడం కలిసొచ్చింది. మరోవైపు తాజా గణాంకాలతో ఆర్బీఐ రాబోయే ద్రవ్య సమీక్షల్లో వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న ఆశలు చిగురిస్తున్నాయి.

డిపాజిట్ వాపస్

ముంబై, ఆగస్టు 12: డిపాజిట్ చేసిన 3 నెలల్లోగా అత్యవసర పరిస్థితి అంటూ డిపాజిటర్లు వస్తే ఆ మొత్తాన్నీ వెనక్కి ఇచ్చేయాల్సిందేనని ఎన్‌బీఎఫ్‌సీలకు ఆర్బీఐ సోమవారం స్పష్టం చేసింది. అయితే వడ్డీ చెల్లింపులుండవు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఇది అమల్లోకి రానున్నది.

పీఎన్‌బీ బ్రెయిలీ కార్డ్

పీఎన్‌బీ.. అంతఃదృష్టి బ్రెయిలీ డెబిట్ కార్డును అందుబాటులోకి తెచ్చింది. చూపు లేని వారికోసం దీన్ని పరిచయం చేసింది. రూపే నెట్‌వర్క్‌పై ఇది లభిస్తుంది.

అప్‌ట్రెండ్‌లో బంగారం-వెండి

- **4 రోజుల్లో తులం రేటు రూ.1,310 పైకి**

న్యూఢిల్లీ, ఆగస్టు 12: బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ.270 ఎగిసి రూ.70,580ని తాకింది. 22 క్యారెట్ రూ.250 ఎగబాకి రూ.64,700గా నమోదైంది. దీంతో గడిచిన నాలుగు రోజుల్లో తులం మేలిమి పుత్తడి ధర రూ.1,310 పెరిగినట్టైంది. ఆభరణాల పసిడి సైతం రూ.1,200 పుంజుకున్నది. ఇక ఢిల్లీలో 99.9 స్వచ్ఛత కలిగిన గోల్డ్ రేటు రూ.200 పుంజుకొని రూ.72,350గా ఉన్నది. 99.5 స్వచ్ఛతతో ఉన్నది రూ.72,000గా నమోదైంది. ఇదిలావుంటే వెండి ధర రూ.1,000 అందుకుని రూ.83,500ను చేరింది. హైదరాబాద్‌లో రూ.87,500 పలికింది. అంతర్జాతీయంగా చూస్తే ఔన్సు గోల్డ్ రేటు 8.40 డాలర్లు పెరిగి 2,481.80 డాలర్లుగా ఉన్నది. ఔన్సు వెండి 28.01 డాలర్లుగా నమోదైంది. కొనుగోలుదారులు, ఆభరణాల తయారీదారుల నుంచి పెరిగిన డిమాండే ధరలను పరుగులు పెట్టిస్తున్నాయని మార్కెట్ వర్గాలు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు.



జహీరాబాద్ ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

ఫార్మాసిటీకి భూములు ఇవ్వబోమని తెగేసి చెప్తున్న మహిళా రైతులు

ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరుబాట

- **న్యాల్‌కల్‌లో రైతులకు తెలియకుండా భూసర్వే**
- **అక్రమంగా భూములు గుంజుకుంటే ఊరుకోం**
- **జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్**
- **బాధిత రైతులకు సంఘీభావం**

న్యాల్‌కల్, ఆగస్టు 12: సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీకి వ్యతిరేకంగా రైతుల పక్షాన పోరాడుతామని జహీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఈదులపల్లి శివకుమార్ భరోసా ఇచ్చారు. నిమ్జ్‌లో భాగంగా వడ్డి, డప్పూర్, మల్గి గ్రామాల పరిధిలో ఫార్మాసిటీ ఏర్పాటుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమానికి వారు మద్దతు తెలిపి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే న్యాల్‌కల్ మండలాన్ని నిమ్జ్ పారిశ్రామిక ప్రాంతం పేరుతో నాశనం చేశారని ధ్వజమెత్తారు. మళ్లీ కొత్తగా 2,000 ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటుకు భూములను గుంజుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. గుట్టుచప్పుడు కాకుండా భూసర్వే చేపట్టి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు, రైతులకు అండగా ఉండి వారి పక్షాన ఫార్మాసిటీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం ఫార్మాసిటీలో కోల్పోతున్న రైతుల భూములను పరిశీలించారు. ఫార్మాసిటీని ఏర్పాటు చేయవద్దని కోరుతూ జహీరాబాద్ ఆర్డీవో రాజుకు రైతులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు నారాయణ, రవీంద ర్, నాయకులు రవికుమార్, సుభాశ్‌గుప్తా, నర్సింహారె డ్డి, విజయ్‌కుమార్, గుండప్ప, సంగ్రాంపటేల్, శ్రీకాంత్‌రెడ్డి, మారుతీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై 23న వరలక్ష్మీ వ్రతాలు

ఆర్జిత సేవా టికెట్ 1,500 • తెల్లరేషన్‌కార్డు ఉంటే ఉచితం:ఈవో

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): ఏపీలోని విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 23న సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రూ.1,500 ఆర్జితసేవా టికెట్ ఉన్న భక్తులతో వ్రతం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు తెల్లరేషన్ కార్డు కలిగి ముందస్తు దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా వ్రతాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 17 నుంచి 21 వరకు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు.

BLOCKBUSTER నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	రామకృష్ణ ఎ/సి - అబిడ్స్
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్	సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	సంపూర్ణ - వనస్థలిపురం
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	సెన్వేషన్ ఎ/సి- ఖైరతాబాద్	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల
SVC CINEMAS శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
SVC CINEMAS ఈశ్వర్ - అత్తాపూర్	వెంకటరమణ - కాచిగూడ	నర్తకి ఎ/సి - మల్కాజ్‌గిరి
SVC CINEMAS శివశక్తి ఎ/సి - కాప్రా	ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి		సంతోష్ ఎ/సి - ఇబ్రహింపట్నం

PVR ఆర్.కె - బంజారాహిల్స్	PVR ఐకాన్ - హైటెక్ సిటీ	AMR ఎఎంఆర్- మౌలాలి	Cinépolis సుధ ఎ/సి - శాలిబండ	విజయలక్ష్మి- ఎల్‌బీనగర్
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట	PVR ATRIUM మాల్-గచ్చిబౌలి	MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్	MOVIETIME మీరజ్ పీవీఆర్ - బిల్‌సుఖ్‌నగర్	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR ఇనీఆర్బిట్‌మాల్- మాదాపూర్	PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్	MOVIETIME స్టైమాల్-సనత్‌నగర్	MOVIETIME మీరజ్ పీవీఆర్ - వీడీఎల్	అపర్ణ పీవీఆర్ - నల్లగండ్ల
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి	MOVIETIME మీరజ్ పీవీఆర్ - చందానగర్	AMB ఎఎంబి ఎ/సి -గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట	INOX ఐ.ఎస్.ఎమ్ - మదీనాగూడ	Cinépolis CCPL- మల్కాజ్‌గిరి	MOVIETIME రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి	పీవీఆర్ప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పీవీఆర్- ఎర్రమంజిల్	INOX ఎం.పి.మాల్- కాచిగూడ	Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్	MOVIETIME లక్ష్మీపరమేశ్వర- మియాపూర్	ఎంక్కూట్- అత్తాపూర్
PVR పీవీఆర్ - మూసారంబాగ్	INOX పత్వవెక్షిప్ మాల్ - కూకట్‌పల్లి	Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ASIAN పీవీఆర్ మూవీస్ -ఉప్పల్	పీవీఆర్ మూవీస్ - ఆర్.సి.పురం
PVR ప్రెస్టేజ్ ఫైమ్ - గచ్చిబౌలి	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్		TIVOLI టివోలి - సికింద్రాబాద్	శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
వరంగల్ జిల్లా			**మహబూబ్‌నగర్ జిల్లా**	**మెదక్ జిల్లా**
జెమిని ఎ/సి - వరంగల్	ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం	విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల	ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్	సాయిదత్త 70 ఎ/సి - మెదక్
పీవీఆర్ యస్2 - వరంగల్	వీకారామ ఎ/సి - మణుగూర్	సంగీత ఎ/సి - పెద్దపల్లి	వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి	వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	లక్ష్మీ 70 ఎ/సి - మధిర	లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి	SVC వెంకటేశ్వర గద్వాల్	మెహెవ్ ఎ/సి - జహీరాబాద్
భవాని ఎ/సి - కాజీపేట్	సాయిబాలాజీ - సత్తుపల్లి	లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల	పరమేశ్వర ఎ/సి - షాద్‌నగర్	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
MYTHRI లక్ష్మీ - మహబూబాబాద్	లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట	వికెఎం ఎ/సి - హుస్నాబాద్	MYTHRI పార్థసారథి - కల్వకుర్తి	తిరుమల 70 ఎ/సి - గజ్వేల్
SVC కృష్ణ ఎ/సి - జనగాం	**కరీంనగర్ జిల్లా**	**నిజామాబాద్ జిల్లా**	పరమేశ్వర ఎ/సి - కొత్తకోట	**రంగారెడ్డి జిల్లా**
ఖమ్మం జిల్లా	వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్	పీవీఆర్ - నిజామాబాద్	**నల్గొండ జిల్లా**	SVC శ్రీరిరుమల - తాండూర్
కెపిఎఫ్ ఎ/సి - ఖమ్మం	ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్	గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్	పీవీఆర్ సినీమ్యాక్ - నల్గొండ	శైలజా ఎ/సి - వికారాబాద్
పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం	SVC ప్రతిమా - కరీంనగర్	ప్రియా డీలక్స్ - కామారెడ్డి